# STUDENT PUBLICATIONS

శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల

విజయవాడ-520 004

# విశ్వనాథ సాహిత్య సమాలోచనం



## SRR & CVR Government Degree College (A), Vijayawada

Proceedings of the Two day National Seminar on the Literature of Jnanapeeth Awardee, Kavi Samrat, Padmabhushan Dr. Viswanatha Satyanarayana held on 7-8 September, 2017

Organized by the Departments of Telugu, Hindi & Sanskrit

ISBN 978-93-5288-332-5

# విశ్వనాథ సాహిత్య సమాలోచనం

జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

**7, 8 సెప్టెంబరు, 2017**

గౌరవ సంపాదకులు

**డాక్టర్ వెలగా జోషి**

ప్రిన్సిపల్ & అధ్యక్షులు

సంపాదకులు

డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ

డాక్టర్ వేల్పుల మోహనరావు

డాక్టర్ ఇవటూరి శ్రీనివాసరావు

డాక్టర్ మెండా దేవానందకుమార్

తెలుగు హిందీ సంస్కృత విభాగాలు

**శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల**

విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

**Phone:0866-2430060 Fax:0866-2441092**

**Email : principal@srrcvr.org, srrandcvr@gmail.com**

**Webstie: www.srrcvr.org**

National Seminar Papers on **'The Literature of Kavi Samrat Viswanatha Satyanarayana'** named as ***Viswanātha Sāhitya Samālo:chanam***

*1st Edition: May, 2018*
Copyright @ Publisher

*Hon'ble Editor*
Dr. Velaga Joshi

*Editors*
Dr. Kanukollu Balakrishna
Dr. Velpula Mohanarao
Dr. Ivaturi Srinivasa Rao
Dr. Menda Devananda Kumar

**ISBN 978-93-5288-332-5**

Pages : xvi + 403

Copies : 500

Price : 600/-

*DTP & Cover Page Design*
P. Sobha Rani
Vijayawada, Cell: 9032773821

*Publisher*
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

*Printers*
**Rohit Printers**
Vijayawada
Cell: 9030866059

*For Copies*
Departments of Telugu, Hindi & Sanskrit
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

ISBN 978-93-5288-332

కథా సమాలోచనం


103. ముగ్గురు బిచ్చగాళ్ళు కథలో సహృదయత – డాక్టర్ మెండా దేవానందకుమార్ 322-323
104. జీవునియిష్టం కథానిక – భిన్న దృక్పథాలు – ఎన్ శ్రీకాంత్ 324-326
105. విశ్వనాథ సత్యనారాయణ చిన్న కథలలో ప్రతిఫలించే విశేషాంశాలు – డాక్టర్ అసిలేటి నాగరాజు 327-331
106. విశ్వనాథ సత్యనారాయణ కథలపై సంస్కరణోద్యమ ప్రభావం – బానోతు మోహన్ 332-335
107. విశ్వనాథ సత్యనారాయణ చిన్నకథలు కథావిశ్లేషణ – జి నగేష్ బాబు 336-338
108. స్నేహం ఒక వరం – జూటూరు అరుణ 339-340
109. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి చిన్నకథలు – విశేషాంశాలు – డాక్టర్ పాన్గోతు భగ్గు 341-345
110. విశ్వనాథ సాహిత్య సమాలోచనం – అందులో కథ – ఎ. శివరంజని 346-347
111. విశ్వనాథవారి ఇంకొకవిధము కథ – సందేశం – ముత్యాల రాఘవ గణేష్ కుమార్ 348


విమర్శ సాహిత్య సమాలోచనం


112. విశ్వనాథ దృష్టిలో పెద్దన సృష్టి – తంత్రవహి శ్రీరామమూర్తి 349-353
113. విశ్వనాథ విమర్శగ్రంథాలు – పరిశీలన – ఎలగొండ రాములు 354-355
114. విమర్శకాగ్రేసరులు విశ్వనాథ సత్యనారాయణ – కె. పుణ్యవతి 356-358
115. విశ్వనాథ ఆత్మకథ – విశేషాంశాలు – డాక్టర్ ఇరపని మాధవి 359-361
116. విశ్వనాథవారి అసంకలిత సాహిత్యం నన్నయ్యగారితో గల అనుబంధం – వాసిరెడ్డి భవాని 362-365


हिन्दी


117. ज्ञानपीठ पुरस्कृत तेलुगु के विशिष्ट साहित्यकार श्री विश्वनाथ सत्यनारायण - प्रो.आर.एस. सरराज 366-367
118. विश्वनाथ सत्यनारायण कृत 'एकवीरा' में संस्कृति - डॉ. पेरिसेट्टि श्रीनिवासराव 368-371
119. तीन भिक्षुओं की कथा में सहृतयता - डॉ. वेल्पुला मोहनराव 372-373
120. विश्वनाथ सत्यनारायण के उपन्यास 'एकवीरा' की ऐतिहासिकता - डॉ. पी.वी.डी. श्रीदेवी 374-376
121. विश्वनाथ सत्यनारायण साहित्यिक अनुशीलन - वेयिपड़गलु के विशेश संदर्भ मे - डॉ. शमीला परवीन 377-379
122. श्री. निश्वनाथ जी का सहित्यः एक नजर - डॉ. रमा पद्मजा 380-383
123. कवि सम्रट्टु, विश्वनाथ सत्यनारयण के साहित्य वैशिष्टय्म - श्रीमती अनुमोलु रामलक्ष्मी 384-385
124. विश्वनाथ स्तयनारायण जी का प्रमुख गीतिकाव्य... किन्नेरसानि - डा.सी.हेच.वी.महालक्ष्मी 386-389
125. कवि सम्राट विश्वनाध सत्यनारायण साहित्य अनुशीलन - शेख अब्दुल खादर 390-391


संस्कृतम


126. विराट्वाङ्मयमूर्तेः विश्वनाथसत्यनारायणस्य गैर्वाणीनाटकवाङ्मयम् .गुप्तपाशुपतम् . – आचार्य पि. वरप्रसादमूर्तिः 392-393
127. अशनिनिराशे कविसाम्राट् विश्वनाथ सत्यनारायणस्य वैज्ञानिकी दृष्टिः - डा.उपद्रष्ट वेङ्कटरमणमूर्तिः 394-395
128. विश्वनाथस्य "अशनिनिरास"नाटकपरिशीलनम् डा. इवटूरि श्रीनिवासराव: 396-397

 ISBN 978-93-5288-332-5

# 111. విశ్వనాథ 'ఇంకొక విధము' కథ-సందేశం

ముత్యాల రాఘవ గణేష్‌కుమార్
బిఏ(తెలుగు) -ప్రథమ
ఎస్ ఆర్ ఆర్&సివి ఆర్ ప్రభుత్వ
డిగ్రీ(స్వయం ప్రతిపత్తి) కళాశాల

**పరిచయం:** కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన చిన్నకథలలో 'ఇంకొక విధము' కథ విశిష్టమైనది. ఇందులో స్నేహం యొక్క గొప్పదనాన్ని వారు హృద్యంగా చిత్రించారు. ఇది ఇద్దరు స్నేహితుల మధ్య ఉండే ప్రేమాభిమానాలను గురించిన కథ.

**పాత్రలు:** గోపీనాథుడు, మలయగిరి అనే ఇద్దరు స్నేహితులు ఈ కథలోని ప్రధానమైన పాత్రలు.

**కథాసంగ్రహం:** గోపీనాథుడు, మలయగిరి ఇద్దరూ మంచిస్నేహితులు. వీరిలో గోపి గొప్పనటుడు. రంగస్థలం మీద అతడు చూపే నటనాప్రతిభకు కాసుకల వర్షం కురుస్తుంది. ఇతడు నాటకరంగంలో ప్రముఖుడు. గోపి వయస్సు ముప్పై ఏళ్ళు. మలయగిరి వయస్సు పదిహేనేళ్ళు. అయినప్పటికీ వీరిరువురూ గొప్ప స్నేహితులు. ఒకరిపట్ల మరొకరిని అమితమైన ప్రేమ, అనురాగం. ఇద్దరిమధ్య అప్పుడప్పుడు పొరపచ్చాలు వచ్చినా తిరిగి కలిసిపోతుంటారు.

ఒకసారి గోపి 'పారిజాతాపహరణం' అనే నాటిక వేయవలసి వస్తుంది. అందులో ఒక పాత్రకు మనిషి దొరకలేదు. అప్పుడు మలయగిరి స్నేహితుడి బాధను అర్థచేసుకొని ఆపాత్రను తాను వేస్తానని గోపీని అడుగుతాడు. స్నేహితుడి మాటకాదనలేక గోపి సత్యభామగా అతణ్ణి తయారు చేస్తాడు. కానీ ఈ చిన్నవాడికి నాటకరంగం కొత్త. పైగా నోట్లోనాలుక లేనివాడు. ఇతడు అసలు ఎలా చేయగలడు అనుకుంటూండగానే నాటిక ప్రారంభమైనది.

అందరూ చాలాబాగా నటించారు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి తిలకించి పులకించారు. ఇళ్ళకు తిరిగి వెడుతూ ఆహా! చిన్నబాలుడు ఎంత బాగాచేసాడు. సత్యభామపాత్రను ఎంత చక్కగ్గా పండించాడో కదా! అనుకున్నారు. గోపి కూడా తన మిత్రుడి ప్రదర్శనను మెచ్చుకున్నాడు.

**సందేశం:** ఈ కథలో ఉన్న రెండు పాత్రలు మనకు స్నేహబంధం యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తాయి. అసలు స్నేహితుడు అంటే మంచిని కోరేవాడు. మానవజీవితంలో మంచినికోరేవారు తల్లి, తండ్రి, గురువు, అక్క, చెల్లి, తమ్ముడు, అన్నయ్య, భార్య, భర్త మొదలైనవారు. మన శ్రేయస్సుకోరేవారితో ఈ కథలోని పాత్రలను మనం అన్వయించుకుంటే చాలాచక్కగానూ ఇంకొక విధంగానూ కవి యొక్క ఉద్దేశం తెలుస్తుంది. స్నేహబంధం యొక్క అర్థం తెలుస్తుంది. మానవసంబంధాల గొప్పదనం అవగతమవుతుంది.

ఉదాహరణకు కథలోని రెండు పాత్రలనూ తండ్రీకొడుకులుగా ఊహించుకున్నా సమన్వయం లభిస్తుంది. తండ్రి కొడుకు మీద ప్రేమ,అనురాగం కురిపిస్తాడు. కోపం వచ్చి మందలించినా కొట్టినా చివరికి ప్రేమతో అక్కున చేర్చుకొని ఆదరిస్తాడు అన్న విషయం 'ఇంకొక విధము' శీర్షిక ద్వారా స్ఫురిస్తుంది.

అలాగే కథలో రెండు పాత్రలను భార్యాభర్తలుగా ఊహించుకుంటే ఒకరిమీద మరొకరికి ప్రేమ, అనురాగం, అనుబంధం, సఖ్యత మరియు నమ్మకం ఎంత ఉన్నదో తెలుస్తుంది. ఒకవేళ ఎప్పుడైనా కోపం వచ్చి ఇద్దరూ గొడవపడ్డా తిరిగి వెంటనే సర్దుకుపోతారు. అంతేకాక చులకనచేయకుండా అవకాశం కల్పిస్తే చిన్నవారైనా తమ ప్రతిభను నిరూపించుకోగలుగుతారు అనే సందేశం ఈ కథ ద్వారా తెలియవస్తుంది.

**ముగింపు:** ఈ విధంగా గోపి మలయగిరి పాత్రల ద్వారా లోకంలో ఏ ఇద్దరి మధ్యనైనా ఉండే అనుబంధాన్ని స్నేహభావాన్ని మానవ సంబంధాలను ఊహించుకునే విధంగా అపూర్వంగా చిత్రీకరించిన విశిష్టమైన రచనయే 'ఇంకొక విధము' కథ.

...

# వారణాసి వారి గేయ కవితా వైభవం

## రాష్ట్రస్థాయి సదస్సు ప్రత్యేక సంచిక

ది. 05.12.2018



శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి
ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల
మాచవరం, విజయవాడ-520 004.

**SRR & CVR Govt. Degree College (A)**
Machavaram, VIJAYAWADA-520 004.

# వారణాసివారి గేయకవితా వైభవం

## రాష్ట్రస్థాయి సదస్సు ప్రత్యేక సంచిక

డిసెంబరు 5, 2018

204

గౌరవ సంపాదకులు

**డాక్టర్ వెలగా జోషి**

ప్రిన్సిపల్ & సదస్సు అధ్యక్షులు

సంపాదకులు

**డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ**

అధ్యక్షుడు, తెలుగు విభాగం

**శ్రీ వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి**

సంపాదకుడు, పార్థతేజం- ఆధ్యాత్మిక కళా సంచిక

తెలుగు విభాగం

**శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి**
**ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల**
**SRR & CVR GOVT. DEGREE COLLEGE (A)**
**మాచవరం, విజయవాడ-520 004.**

Phone: 0866-2430060 Fax: 0866-2441092
Email: principal@srrcvr.org, srrandcvr@gmail.com
Website: www.srrcvr.org

Seminar Papers on "The Lyrical Literature of Varanasi Venkatrao named as ***Varanasīvari Geyā Kavīthavaibhāvam***

**ISBN 978-93-5346-552-0**
Ist Edition : March 2019
Copyright @ Editors

Hon'ble Editor
Dr. Velaga Joshi

Editors
Dr. Kanukollu Balakrishna
Sri Valiveti Sivarama Krishna Murthy

Pages : 214
Copies : 500
Price : 150/-

DTP & Cover Page Design
P. Sobha Rani, Vijayawada.
Sk. Basha, Vijayawada.

Publisher
SRR & CVR Govt. Degree (A) College)
Vijayawada, Krishna Dist., A.P.

Printers
**ROHIT PRINTERS**
Vijayawada
Cell: 9030866059

For Copies
**Sri Varanasi Venkatrao**
D.No. 74-31/1-4/1, Karivepaku Thota,
Maszid Street, Raghu Gardens,
Vijayawada-520 007,
Cell : 92481 62045, 77995 87258
www.varanasivenkatarao.net

19. "వసంతవల్లరి - భావవీచికాఝరి" 131-132
డా॥ అయినవోలు మంజుల

20. కుహూ కుహూ కోయిలమ్మ 133-134
డా॥ కె. సరళ

21. వారణాసి గేయనికుంజం - సామాజిక కాంతిపుంజం 135-140
బేతపూడి సుబ్బారావు

22. వారణాసి వెంకటరావు గారి వాక్య నిర్మాణంలో వైవిధ్యం 141-142
యం. అంజయ్య

23. వారణాసివారి 'సత్యంవద' గేయరూపకం-కొన్నివిశేషాలు 143-146
పి.వి.ఎస్. నాగశ్యామశ్రీ

24. వారణాసివారి గేయకవిత్వం - విశేషాలు 147-149
డా॥ వేల్పుల మోహన్‌రావు

25. వారణాసి వారి 'కోయిల వాలిన కొమ్మ' ప్రకృతి సౌందర్యం 150-154
డా.కోలా శేఖర్,

26. వారణాసివారి నమో షిరిడీశ - సమైక్యతామంజూష 155-156
నామా శ్రీకాంత్

27. వారణాసి గేయాలు - భావకవితా వైభవం 157-160
డా॥ ఏ. నాగజ్యోతి

28. వారణాసి వారు పూయించిన భావకవితాసుమాలు 161-163
వాకా భార్గవ్

29. భావకవితా మహతి - భక్తి గీతలహరి 164-165
కాపవరపు అనిల్‌బాబు

30. వారణాసివారి భక్తికవిత్వం - సద్గురుతత్త్వం 166-170
ముత్యాల రాఘవ గణేష్ కుమార్

31. వారణాసివారి గేయకవితావైభవం 171-175
డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ

 ISBN 978-93-5346-552-0

# 28. వారణాసి వారు పూయించిన భావకవితాసుమాలు

వాకా భార్గవ్
ఎంఏ(తెలుగు) -ప్రథమ సంవత్సరం
ఆంధ్రవిశ్వకళాపరిషత్
విశాఖపట్టణం.
చరవాణి 9177074426

**పరిచయం:** సారళ్యం,మాధుర్యం అనే లక్షణాలతో అలరారుతూ అన్ని వయసుల వారినీ అన్ని స్థాయుల వారినీ ఆకట్టుకునే శ్రీవారణాసి వేంకట్రావుగారి గేయాలలో దైవభక్తి, ప్రకృతి, సమాజం ప్రధానమైన వస్తువులు. అంశం ఏదైనప్పటికీ తాను చెప్పదలచుకున్న అంశంలో తేటతెలుగు సొగసు నుడికారపు తూగుతో స్పష్టంగా గమనించవచ్చు. విద్యార్థులు ఆయా సందర్భాలలో పాడుకోదగిన లలితభావగీతాలను, నృత్యరూపకాలను ఎన్నింటినో రచించిన భావకవితామహతి శ్రీవేంకట్రావుగారు.

శ్రీవారణాసి వేంకట్రావుగారి భావగీతాలలోని విశేషాలను ప్రస్తావించటమే ఈ వ్యాసం లక్ష్యం.

**వారణాసి వారి భావుకత:** వారణాసివారు వెలువరించిన గేయకవితా సంపుటాలలో వసంత వల్లరి లోని గేయాలు విశిష్టమైనవి. ఇందులో గేయాలతోపాటు రూపకాలు కూడా ఉన్నాయి. వసంతవల్లరిలో ప్రారంభంలోని 'స్తుతి'లో "తనువును నాకిచ్చి తనయుని నిచ్చి

ఆత్మశక్తి ఇచ్చి ఆరోగ్యమిచ్చి
నిత్యముతోచు ఆదిత్య నీకన్న

ధరణి నింకెవ్వరు దైవమ్ము నాకు " అంటూ ఆదిత్యుణ్ణి ఔచితీమతంగా అర్థవంతంగా నుతించారు. సూర్యధ్యానంవల్ల ప్రతిఒక్కరూ ఆత్మశక్తినీ ఏకాగ్రతనూ, ఆరోగ్యాన్ని పొందవచ్చు అని భక్తులవిశ్వాసం. తూర్పుదిక్కున కొండలపైనుంచి చీకటి మంచుతెరలను తొలగిస్తూ, నులువెచ్చని కిరణాల వెలుగులు చిమ్ముతూ ఉదయించే భానుడు ఉదయసంజ నుదుటున సిందూరం దిద్దినట్లు ఉన్నట్లు వర్ణించిన ఈ భావచిత్రం ఎంతో మనోహారం. కవిసమయాలలో ప్రసిద్ధ వర్ణనలుకూడా ఉక్తివైవిధ్యంతో, గేయప్రక్రియా సౌందర్యంతో కొత్తగా భాసిస్తాయి.

"కాలానిలమ్మునకే రాలు తనువు దాల్చనేల
నిలువుమా నా భావనలో నిత్య యౌవనముతోడ" అనే కవితాపంక్తులలో దేవులపల్లి వారి శైలి గమనించవచ్చు. ఇటువంటి పదలాలిత్యం, శైలిరామణీయకాల వల్లనే కాబోలు వేంకట్రావుగారు తన గీతాలతో అటు ఆకాశవాణి శ్రోతలకూ ఇటు సాహిత్యాభిమానులకూ అభిమానగేయకవులయ్యారు.

 ISBN 978-93-5346-552-0

సూర్యుణ్ణి గురించి రచించిన ఒక గేయంలో స్వయంప్రకాశం కలిగిన సుర్యుడు నక్షత్రమనీ, సూర్యుని చుట్టూ తిరిగే భూమి గ్రహమనీ, భూమి చుట్టూ తరిగే చంద్రుడు ఉపగ్రహమనే వైజ్ఞానిక అంశాలను కూడా మిళితం చేసి రచించటం విశేషం.

ఆరు ఋతువులు అనే కవితలో ఒక్కో ఋతువులో జరిగే ముఖ్యసంఘటనలను సూచనలను హృద్యంగా వర్ణించారు. కోయిల కూయడం, చెట్లుప్రాణంపోసుకుని చిగిర్చటం మొదలైన అంశాలను వసంతఋతువులో వర్ణించారు. గ్రీష్మఋతువులో మండే ఎండలకు లోకమంతా కుతకుతలాడి పోయింది. ఆ ఎండ శివుడు మూడోకన్ను తెరచినట్లు, విరహవేదనతో రతీదేవి తన భర్త దగ్గరకు వచ్చినట్లు రసోచితంగా వర్ణించారు. మహాకవుల కావ్యవర్ణనలను స్ఫురింపజేశారు. వర్షఋతువు పూర్తి అయిన తరువాత ఆకాశం మబ్బుల బరువును దించుకొని ఎంతో నిర్మలంగా సప్తఋషులు సర్వగ్రహములు దర్శనమిచ్చేటట్లుగా పాలవెన్నెల దారిలో ప్రకృతి తడిసి పరవశించేటట్లుగా ఉందంటూ శరత్‌ఋతువును కళ్ళకు కట్టించారు.

ఇక హేమంతం విషయానికి వస్తే చలికి సూర్యుడు సైతం వణుకుతూ కొండచాటుగా ఉండి అడిగితే వచ్చేది హేమంత ఋతువంటూ ఆ సమయంలో విరబూసే చేమంతి పూలు చెప్పినట్లుగా వర్ణించటం కవి ప్రకృతి తోడి తాదాత్మ్యాన్ని తెలియజేస్తుంది. ఆకులు రాలడంతో తరువులు మోడులైన వేళ తలను దాచుకోలేక ఎక్కడికో వెళ్ళిన పక్షులు, నదులలో నీరులేక చెట్లకు ఆకులు లేక నిశ్శబ్దమైన వేళ వచ్చే ఋతువే శిశిరం అంటూ చక్కగా వర్ణించారు.

**రూపక వైశిష్ట్యం:** ప్రకృతి వర్ణన గేయాలతో పాటు వెంకట్రావుగారి నృత్యరూపకాలు విద్యార్థిలోకంలో ఎంతో ప్రసిద్ధి పొందాయి. మాతృబోధ అనే నృత్యరూపంలోని తల్లి పిల్లల సంభాషణ ఎంతో అందంగా సూక్తిప్రధానంగా ఉంటుంది. ఇందులో నలుగురు పిల్లలు రాముడు, శివాజీ, బుద్ధుడు, నాయకుడు వేషాలలో ఒక్కొక్కరుగా తల్లిని ప్రశ్నిస్తూంటారు. తల్లి ఆయా మహానుభావుల గొప్పదనాలను వివరిస్తూ సమాధానపరుస్తుంది. ఈ రూపకప్రక్రియలోని సందేశం విద్యార్థుల మనసులపై శాశ్వతంగా నిలిచిపోతుందనటంలో అత్యుక్తి లేదు.

ఇంకా టక్కరినక్క, సత్యంవద అనే రూపకంలో నీతి కూడా పిల్లల మనసులపై చెరగని ముద్రవేస్తాయి. విద్యార్థులు ఎంతో ఇష్టపడే ఆవుపులి కథను వారు ప్రదర్శన యోగ్యంగా మలచి అద్భుతంగా రచించారు. అందులోనూ ఆవు ఇంటికి వెళ్ళి తన లేగకు పాలు ఇచ్చి రావడానికి పులి నుంచి అనుమతి కోరినపుడు ఎన్నో జంతువుల హృదయాలలోని పచ్చినెత్తురు తాగిన నా హృదయం నీమాటలకు ఎలా కరిగిపోయిందో నాకు అర్థం కావడంలేదు అంటూ పులి తన హృదయంలో నిగూఢంగా ఉన్న తనకే తెలియని దయాగుణాన్ని ప్రదర్శించింది. పోయిరమ్మని ఆవుకు అనుమతినిచ్చింది.

 ISBN 978-93-5346-552-0

ఆవు దూడకు పాలు ఇచ్చి మంచిమాటలు బోధిస్తున్న సందర్భంలో తన బిడ్డ అభివృద్ధి చూడలేకపోతున్నానని ఇట్లా బాధపడుతుంది.

"కడుపునిండా పాలు త్రాగి మెడలో మువ్వలు మ్రోగిస్తూ
చిందులు త్రొక్కుతూ ఉంటే చూడాలని అనుకున్నా
తన్ను పోటు లేవని చక్కగా పనిచేయుదువని
అందరూ నిన్ను పొగుడుతుంటే అది వినవే కలగన్న" అంటూ

ఎంతో విలపిస్తుంది. ఈ నాలుగు పాదాలు వ్యక్తిగతంగా నాహృదయాన్ని కదిలించి వేశాయి. మానాన్నగారిని గుర్తు చేశాయి. ఆయన అంత్యకాలంలో చూచిన చూపులు మళ్ళీ మరోసారి నన్ను తడిమాయి. అందుకు వారణాసి వారికి నమస్కారములు .

భక్తిభావగేయాలలో వీరు రచించిన ఈశ్వరతత్వం మరో అద్భుత సృష్టి .

"రమ్యమగు గుడి కట్టి రారా స్వామి అన్న
పరేతభూమిని స్థిరనివాసం అంటావు
ఇది ఏమి తత్వము ఈశ్వరా నీది?" అంటూ ఈశ్వరుని వేషధారణను

అందులోని ముఖ్యతత్వాన్ని సహజసుందరంగా వర్ణించారు. వారణాసివారు ప్రకృతి, భక్తితత్వాలతోపాటు దేశభక్తి ప్రబోధగేయాలను కూడా రమణీయంగా రచించారు.

హిమశైల శిఖరాలు కురుల మణులై కుదుర
గంగా తరంగాల బంగారుపుటంచులై కొంగునమరె
గౌతమీ కృష్ణలు ఒడిపాపలై నీకు ఒదిగిపోవ
మూడు జలధులే నీకు మోకరిల్లెను తల్లీ " అంటూ దేశభక్తిని

ప్రకటించారు.

ఇంకా వసంతవల్లరి ఆడియో ఆల్బమ్స్‌లో శ్రీపాద శ్రీవల్లభ ధర్మశాస్త దర్శనంలో కల్యాణ కనకదుర్గ, సత్యసాయికో, స్వర్గసుమన్ శివతత్వ శతకం, పండుగ సందడి ఇంకా బాల సాహిత్యంలో కుహూ కుహూ నృత్యరూపకాలు, మాతృబోధ, ఋతుసంభవం, నదీనర్తనం, మోక్షం, పంట ఇంటికి, స్వరలీలా కృష్ణపరమాత్మ, శివతాండవం మొదలైన రచనలు మనోహరశైలిలో ఉన్నాయి.

**ముగింపు:** వారణాసివారు సూర్యోదయం, చంద్రోదయం, తల్లి, తత్వం, బాలలు, గుడి, ఋతువులు, ప్రకృతి, భక్తి, శక్తి మొదలైన ఎన్నో అంశాలపై అపురూపగేయాలను రచించారు. కొన్ని గీతాలకు తానే స్వరకల్పన చేసి సీడీలుగా వెలువరించటం విశేషం. గేయరూపకం అనే తెలుగు సాహిత్య ప్రక్రియకు వన్నెతెచ్చినవి వారి మాతృబోధ, సత్యంవద అనే రూపకాలు. హితాన్ని తెలిపే సాహిత్యం ఆలోచనాత్మకం, సామాన్యమైన విద్యార్థినైన నాబోటి వాడి మనసునుసైతం కదిలించిన వారి కవితాశక్తికి శతకోటి వందనాలు సమర్పించుకుంటున్నాను.

 ISBN 978-93-5346-552-0

# 29. భావకవితా మహతి - భక్తి గీతలహరి

కాపవరపు అనిల్‌బాబు
ఎం.ఏ(తెలుగు), ప్రథమ సంవత్సరం
ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్టణం.
చరవాణి:8897934202

**పరిచయం:** శ్రీమాన్ వారణాసి వెంకట్రావుగారు ఎంతో భక్తి శ్రద్ధలతో రాసినటువంటి పూజాపుష్పాలు అనే గీతరాగమాలికలో హైందవదేవతామూర్తులు అయిన శ్రీకనకదుర్గ, శ్రీధర్మశాస్త అయ్యప్ప, శ్రీపాద గీతసుధ, నమో షిరిడీశ అనే శీర్షికలతో దేవతామూర్తులపై భక్తితో గీతరచన చేయడం జరిగింది. ఈయన తన భక్తిగీతాలు శ్రీకనకదుర్గ అమ్మవారిపై కల్యాణదుర్గలో జైజై అనే గీతం, ఎంతో చల్లనితల్లి, అమ్మ నమ్మిమితి, కల్యాణ వైభోగం, అదే అల్లదే అనే గీత రచనలు చేశారు. శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప పేరు మీదుగా కొండ కోనల నడుమ ఎప్పుడు ఎప్పుడు వెళదాం, అదిగదిగో ఎట్టా తీర్చుకోను పదునెట్టాంబడిపై, కంటిని కనులారా అనే గీతాలను కూడా రచించారు. ఎవరయ్యా, ఈశ్వరతత్త్వం అయ్యోశివయ్య, సులభసాధ్యం, శ్రీశైలశిఖరం, తత్వబోధ, పరమేశ్వరన్ అనే గీతాలను మనోహరంగా రచించారు.

వారణాసివారు రచించిన 'పూజాపుష్పాలు' సంపుటిలోని భక్తిగీతాల విశేషాలను ప్రస్తావించడమే ఈవ్యాసరచనోద్దేశం.

**కళ్యాణదుర్గ:** కళ్యాణదుర్గ అనే శీర్షికతో కనకదుర్గమ్మపై రచించిన గీతాలలో మొదటిది కళ్యాణదుర్గ. కళ్యాణం అంటే శుభం. ఈ శీర్షికకు శుభం కలిగించే దుర్గ అని అర్థం. ఇందులోని ఒక గీతంలో జైజైజై జగత్ .......దుర్గమ్మకు జైజై అనే పల్లవి మొదలవుతుంది. ఈ గీతాలలో కనకదుర్గమ్మ అసాధ్యమైన వరములు పొందిన దుష్టరాక్షసులను సంహరించి జగత్‌కళ్యాణం గావించిన విశేషాలను కవి సరళరీతిలో వర్ణించారు.

'అదే అదే ...అనే గీతంలో శ్రీవారణాసివారు దేవీనవరాత్రులు నవదుర్గల అలంకార వైశిష్ట్యాన్ని అపూర్వంగా వర్ణించారు. కనకదుర్గమ్మ, బాలాత్రిపురసుందరీదేవి, లలితాదేవి, గాయత్రి, అన్నపూర్ణ, సరస్వతి, మహాలక్ష్మి, దుర్గ, మహిషాసురమర్ధని, రాజరాజేశ్వరీ అవతారాలను కళ్ళకుకట్టినట్టు వర్ణించారు.

'అమ్మానమ్మిమితి' అనే గీతంలో దుష్టులైన రాక్షసులను సంహరించి భక్తులను రక్షించడానికి ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మను శ్లాఘించారు. ఈ కొండపై తపస్సు చేస్తున్న అర్జునుని పరీక్షించడానికి వచ్చిన పరమేశ్వరుడు దుర్గమ్మను పార్వతీదేవిరూపంగా గుర్తించి దుర్గామల్లేశ్వరునిగా ఇక్కడ కొలువు తీరాడు. ఇట్లా ఆదిదంపతులకు అవాసమై మరోకైలాసంగా విలసిల్లుతున్న ఇంద్రకీలాద్రి మహాత్మ్యాన్ని వారణాసివారు ఈ గేయంలో స్తుతించారు.

 ISBN 978-93-5346-552-0

**శ్రీధర్మశాస్త దర్శనం:** శ్రీధర్మశాస్త్ర అనే గీతమాలికలో "శంకర కుమార ...." అనే గీతంలో హరిహరసుతుడైన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి లీలలను వర్ణించారు. అంతేకాక ఆయన పుట్టుకతోపాటు ఆయన వెలసిన శబరిమల విశిష్టతలనూ ఆయన వాహనం, ఆయన సోదరుల విశేషాలను ఈ గేయంలో లయబద్ధంగా అక్షరీకరించారు. అయ్యప్ప జన్మరహస్యం లోకకళ్యాణకారకమంటూ స్తుతించారు.

"ఎట్టా తీర్చుకొను ....." అనే గీతంలో అయ్యప్పదర్శనానికి శబరిమల వెళ్ళే భక్తుల కష్టాలను దారిలోని ఇబ్బందులనూ దైవదర్శనంతో ఆ శ్రమను మరచిపోయి పొందే ఆనందాన్ని వర్ణించారు.

"శివకేశవులను సేవింపనేల
అయ్యప్పన్ ఒక్కనే అర్చించితే చాలు
కాశీ శ్రీరంగాలకు కదలిపోవగ నేలా
శబరిమల ఒక్కసారి పైనమైన చాలు
ఏకాదశి శివరాత్రి ఎందుకు ఉపవాసాలు
ఏటేటా అయ్యప్పదీక్ష పూనిన చాలు"

ఇంకా అయ్యప్ప మాలధారణ ప్రత్యేకతలు, శబరిమల పంపానది మహిమలు మొదలైన అంశాలను మనోహరంగా వర్ణించారు.

'శివతత్త్వ సప్తకం' లోని 'నేను ఎవరయ్యా ....' అనే గీతంలో
" తెరను తీయరా కంటిపొరను తీయరా
నీ తత్త్వము తెలియజెప్పరా నా స్వామి
నీరూపము కనుల జూపరా"

అంటూ శివతత్త్వంలోని సూక్ష్మాలను భావగర్భితంగా వర్ణించారు.

' సులభసాధ్యుడు' అనే గీతంలో అమాయకభక్తిని చక్కగా ప్రకటించారు.
" నీ కొండపైకి ఎక్కిరాలేనని
కైలాసగిరి వీడి కదలివచ్చావ
సులభసాధ్యుడవయ్యా సర్వేశ్వరా నీవు
అభిషేకమును జేయ జలము తేలేనని
తలపైన గంగతో తరలి వచ్చావా " అంటూ నిస్సహాయడి భక్తుడి ప్రార్థనను ఔచితీమంతంగా రచించారు.

**ముగింపు:** పండితులేకాక పామరులలో సైతం భక్తిభావాన్ని పెంపొందింపజేసే వారణాసివారి ఈ భక్తిగీతాలు ఆయా సందర్భాలకు అనుగుణంగా పాడుకోవటానికి అనుకూలంగా ఉంటాయి. అక్షర ముద్రణలోనేకాక వీనులవిందైన స్వరరచనతో ధ్వనిముద్రణలో కూడా అందుబాటులో ఉన్న ఈ పూజాపుష్పాలు వారణాసివెంకట్రావుగారు సర్వేశ్వరునికి సమర్పించిన ఎల్లవేళలా వికసించే సువర్ణ దివ్య పారిజాతసుమాలు.

 ISBN 978-93-5346-552-0

# 30. వారణాసివారి భక్తికవిత్వం - సద్గురుతత్త్వం

ముత్యాల రాఘవ గణేష్ కుమార్
బిఎ (తెలుగు) – ద్వితీయ సం.
ఎస్ ఆర్ ఆర్ & సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల
విజయవాడ

**పరిచయం:** బ్రహ్మశ్రీ వారణాసి వెంకటరావుగారు రచించిన భక్తిగీతాలు జనరంజకమైనవి. ఎంతోమంది భక్తులకు అవి హృదయోల్లాసకారకాలు. దైవభక్తి, ఆధ్యాత్మికశక్తి సమాజచైతన్యానికి దోహదమౌతాయనే నిశ్చయంతోనే వారణాసివారు అనేక భక్తిగీతాలు వెలువరించి ఉంటారని నా విశ్వాసం.

వారణాసివారి 'పూజాపుష్పాలు' అనే భక్తిగీతసంపుటిలోని సద్గురుతత్త్వాన్ని విశ్లేశించటమే ప్రస్తుత వ్యాసరచనోద్దేశం.

**భక్తితత్త్వం:** భగవంతునికి చేసే సేవయే భక్తి అని శంకరాచార్యులు అన్నారు. శ్రవణం, కీర్తనం,స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అనే నవవిధభక్తిమార్గాలూ భగవత్ తత్త్వాన్నీ, భక్తితత్త్వాన్నీ చక్కగా వివరిస్తాయి. భగవంతుడు తనకుమారుగా సృజించడంవల్లనే నరుడు గొప్పవానిగా చెప్పబడుతున్నాడు. సృష్టిలోని జీవరాసులన్నిటిలోకి ప్రత్యేకమైనది మానవజన్మ. అట్లా భగవంతుడు సృజించిన దుర్లభమైన మానవజన్మను సార్థకం చేసుకోవడానికి భక్తిమార్గమే శరణ్యం.

శ్లో. "గురుబ్రహ్మః గురువిష్ణు: గురుదేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః"

గురువు అంటే అజ్ఞానము అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే శక్తిస్వరూపుడు. ఆయిన బ్రహ్మ,విష్ణు,మహేశ్వర రూపము. భగవంతుడొక్కడే అసలైన గురువు.

శ్లో. "బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తి
ద్వంద్వాతీతం త్రిగుణరహితం ........"

కనుక దివ్యానందాన్నిచ్చే ఆనందస్వరూపుడు ద్వైతములన్నింటికీ అతీతమైన అద్వైతమూర్తిఅయనే, అత్యుత్తమమైన అద్వైత జ్ఞానమూర్తి ఆయనే. బ్రహ్మామూ ఆయనే, విష్ణువూ ఆయనే, శివుడూ,పరమాత్మా, పరబ్రహ్మమూ కూడా ఆయనే. అటువంటి అత్యుత్తమ గురువునకు ప్రణామాలు. సృష్టిస్థితిలయకారులు మువ్వురూ కలిసిన త్రిమూర్త్యాత్మకుడైన భగవంతుడే అసలైన గురువు అనే భావం వారణాసివారి భక్తిగీతాలలో

 ISBN 978-93-5346-552-0

గమనించవచ్చు. అందులోనూ భగవంతుని గురురూపాలైన శ్రీపాదవల్లభుడు, షిరిడీసాయిబాబా, భగవాన్ సత్యసాయిబాబా గురించి వీరు రచించిన గీతాలు గురుతత్త్వాన్నీ భక్తితత్త్వాన్నీ విశదపరుస్తాయి.

**శ్రీపాదగీతసుధ:** పుణ్యమూర్తులైన అత్రి అనసూయలను పరీక్షించటంకోసం త్రిమూర్తులు వచ్చారు. అనసూయాదేవి వారిని చిన్నపిల్లలుగా చేసి పాలిచ్చి పెంచసాగింది. త్రిమూర్తులు ఆమెను తల్లిగా స్వీకరించి ఆమె కడుపున త్రిముఖస్వరూపంతో దత్తాత్రేయుడుగా జన్మిస్తారు. ఈ త్రిమూర్తుల శ్రీదత్త అవతారాన్ని జీవితాన్ని, మహిమలనూ వారణాసివారు

" ఎవరో తెలుసుకున్నారా.
శ్రీపాదవల్లభుడెవరో
తెలుసుకున్నారా ......" అనే గీతంలో హృద్యంగా

వివరించారు.

అంతేకాక "నిన్నే శరణంటి శ్రీపాద వల్లభ
తెలిసి తెలియకో చేసిన అఘములు
పరిహరించు పరమాత్ముడవని " అంటూ దత్తాత్రేయుని

రెండవ అవతారమైన శ్రీపాదవల్లభుని మహత్త్వాన్ని వర్ణించి చరితార్థులయ్యారు.

**నమో షిరిడీశా:** కలియుగదైవంగా, గురువుగా భక్తుల పూజలు అందుకొంటున్న శ్రీ షిరిడీ సాయిబాబావారి జీవితాన్ని, మాహాత్మ్యాన్నీ, సందేశాన్ని వారణాసివారు తన గేయాలలో చక్కగా వివరించారు.

షిరిడీసాయి వైభవాన్ని వర్ణిస్తూ

"షిరిడీ ఆలయశిఖరం ఉర్విజనసర్వపాపహరం
కలిలో యాగఫలం కలిగించును సాయి దర్శనం
సాయి దర్శనం సర్వపాపహరం" అని వివరించారు.

సాయినాథుని షిరిడీ రాక, వారి వేపచెట్టు నివాసం, దివ్యమైన వారి జీవితం, కలియుగదివ్యధామమైన షిరిడీక్షేత్రం మొదలైన అంశాలను వారణాసివారు మనోహరంగా వర్ణించారు.

" సాయిమహిమలు తెలుపగా తరమా
పలుకే తానైన బ్రహ్మకైనా...." అని షిరిడీలో జరిగిన

సంఘటనలు, స్వామి నీటిదీపాలు వెలిగించడం, అనేకమంది భక్తులకు రాముడిగా, కృష్ణుడిగా, హనుమగా దర్శనము ఇవ్వడం మొదలైన అనేకసాయిలీలలు అపూర్వంగా

వర్ణించారు. కర్మయోగి, ధ్యానయోగి, జ్ఞానయోగి, సద్గురువు, కలియుగదైవం అయిన షిరిడీ సాయి తనకాలినుండి గంగను సృష్టించారు. అక్కడిప్రజల బాధలు తీర్చి వారిని సన్మార్గంలో నడిపించిన సాయిదైవలీలలను

"సాయిలేని తావు ఏది సాయికాని జీవుడెవారు

అంతట అన్నిటా ఆ సాయే అంతర్నేత్రం తెరువగలిగితే" అనే గేయంలో కళ్ళకు కట్టించారు. ఇంకా "ఎంతభక్తసులభుడవో బాబా నీవు

తలచినంతనే చాలు నిలిచేవు మాచెంత" అంటూ అగ్నిలో పడిన బిడ్డను కాపాడి తల్లి బాధలు తీర్చడం వంటి సాయిమహిమలను వర్ణించి పిలిస్తే పలికేసాయిగా భక్తులహృదయాలలో నిలిచిన వైనాన్ని వివరించారు.

కొత్తప్రదేశాలకు యాత్రలు చేయడంవల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుంది.

" బాబాను సూసొద్దాం భామ పదపదవే

ఒక్కసారి సూస్తే సాలు వొళ్ళు మరసిపోతామంట" అనే జానపదబాణిలో రచించిన గీతంలో గిరిజనుల జీవనవిధానాన్నీ, యాత్రలవల్ల కలిగే మనశ్శాంతినీ వర్ణించారు. షిరిడీయాత్ర సర్వపాపహరం, సర్వదు:ఖహరమనీ, ఆనందదాయకమనీ వివరించారు.

"హారతందు కోవయా షిరిడీ సాయిబాబా"..................అనే పాట ద్వారా సాయికి ఇష్టమైన మధురమైన 'సాయి హారతి' రచించారు. అలాగే " నిదురపో నిదురపోవయ్య సాయీ " ..... అని చక్కటి జోలపాట సాయికి వారణాసివారు రచించి సాయికృపకు పాత్రులయ్యారు వెంకట్రావుగారు.

సత్యసాయికో స్వర్ణసుమం: కలియుగదైవం, మహిమావతారం, ప్రేమావతారము, శివశక్తి స్వరూపము భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారు లీలలను 8 పాటలలో వర్ణించారు కవిగారు. ఇందులో ప్రథమంగా.

"పరమ పవిత్రం నేత్రానందకరం.

చిత్రావతీ తీర పుట్టపర్తి క్షేత్రం " అని చక్కటి ఇహలోక వైకుంఠధామమైన చిత్రావతీ తీర పుట్టపర్తి వైభవాన్ని ఆ పుణ్యక్షేత్ర మహిమలనూ వివరించారు. సత్యసాయి షిరిడిసాయి అవతారము అని, ఈ అవతారము 'ప్రేమ' యొక్క తత్త్వాన్ని ప్రజలకు చెప్పటం, అన్ని మతాల సారం ఒక్కటే అని, అన్ని మార్గాలూ భగవంతుని చేరడానికే అని సర్వమత సమ్మేళనకోసం సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే అంశాలను భక్తులకు అందించి లోకకల్యాణానికి శ్రీకారం చుట్టి అందరికీ

 ISBN 978-93-5346-552-0

సేవాభావగుణాలు నేర్పిన సత్యసాయి బాబావారిని గురించి కవి ఎంతో భక్తితో, ఆర్తితో పాటలు రచించారు..

"నిదుర మేలుకో మనసా మనసా "

"అదుగో ఆరుదెంచుచున్నాడు సాయి. " అని సాయిని దర్శించుకొన్నవారు ధన్యులు అని సాయిని మనసారా దర్శించమని కవి ఉద్బోధించారు. సత్యసాయిబాబాను స్వయంగా వారణాసి కుటుంబం దర్శించి వారిజన్మను తరింపజేసుకున్నారు. తొమ్మిది భక్తిగీతాలు రాసి స్వామికి సమర్పించి సాయి సేవలో తరించారు.

" ఎవరున్నారు సాయి నాకెవరున్నారు సత్యసాయి.

శ్వాస ఉన్నంతవరకూ శాశ్వతుడవా నీవుగాక "(4 .పాట) అని చక్కగా సాయి ఒక్కడే ఈ సృష్టికి మూలమని సాయి సర్వాంతర్యామి అని ఆయనే తన సర్వస్వమని కవి వర్ణించారు.

"ఎంత దయామయుడో

చింతలు తీర్చే మా సత్యసాయి ." ఎంతో దయామయుడు సాయి శివశక్తి రూపాన అవతరించి భక్తులను సన్మార్గంలో నడిపిస్తూ, కులమత భేదాలు లేక అందరూ సమానులని అందరిని వసుధైకకుటుంబంగా మలచారు సత్యసాయి బాబావారు. దీనులను ఆదుకోటానికి భక్తులకు సేవామార్గము ముఖ్యమని చాటిచెప్పి నరుడిలో సాయి నారాయణుని చూడమని వారి సేవయే నారాయణ సేవ అని బోధించారు. (love all - serve all) 'అందరిని ప్రేమించు – అందరిని సేవించు' అని స్వామి అనేక విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, నీటి ప్రాజక్టులు నిర్మించారు. దీని ద్వారా దీనులను, నిరుపేదలను, ఆర్తులను ఆదుకొని వారికి వైద్యసేవలు, త్రాగునీరు, విద్యను అందించి సాయినాథుడు అని ఆయన దయామయుడు, కరుణామయుడు చింతలు తీర్చే సాయి అని కవి చక్కగా వివరించారు.

"పసికందుగా నిను పరుంచినా"

తాటి యాకును తలపై దాల్చి .

చాటి చెప్పె నాగేంద్రుడు.

అవతరించే భువి హరియని. చిన్ననాట పసిబిడ్డగా ఉన్నప్పుడు నాగేంద్రుడు పడగవిప్పి తాను నిదురించిన చోట పాము శేషరూపములో దర్శనమిచ్చింది. అది చూసినవారు నాగేంద్రుడు శివుడి కోసం వచ్చాడు అని శివశక్తి రూపానికి నిదర్శనంగా ఈ ఘట్టం నిలిచింది. ఇంకా స్వామి చిన్ననాట అనేక లీలలు చేసి తన 14 వ ఏట

 ISBN 978-93-5346-552-0

"నేను సాయిబాబాను", మాయతొలగినది కావున భక్తులవద్దకు వెళ్తాను అని చిన్ననాట ఒక తోటలో సాయిబాబా చిన్నసాయి అవతారప్రకటన చేశారు. ఆనాడు మొట్టమొదటగా "మానసభజరే గురుచరణం దుస్తర భావసాగరతరణం............ అనే చక్కటి పాటను స్వామి పాడి నేనే సాయిబాబాను నా అవతారము దీనజన ఉద్ధరణకు అవతరించినట్లు ప్రకటించిన ఘట్టాలు అనేకలీలలు మహిమలు అని తన పాటల ద్వారా వారణాసి వారు చక్కగా సరళరీతిలో వివరించారు. అలాగే మంగళహారతికొరకు సాయి మీద చక్కని పాట స్వరపరిచారు.

" హారతీయరే మంగళహారతీయరే

సత్యసాయి రూపునకు సర్వజగత్కారునకు" అని చక్కగా 'సర్వదేవతాతీత' భగవాన్ శ్రీసత్యసాయిబాబావారి పై చక్కని మంగళహారతి రాసి సాయి భక్తజనులమనస్సులను పులకింపజేశారు కవి.

**ముగింపు:** మానవసమాజంలో బాధలు,దు:ఖాలు, హింసలు ప్రబలినపుడు భగవంతుడు "సంభవామి యుగేయుగే" అన్న మాట ప్రకారమే తప్పక అవతరించి ధర్మస్థాపన చేస్తాడు. మనిషిలోని దుష్టత్వాన్ని సంహరించి శిష్టత్వాన్ని పెంచి పోషించి భక్తులను సన్మార్గంలో నడిపిస్తూ మానవకల్యాణం కోసం ధరించిన అవతారమే గురుతత్త్వం అన్న సారాంశం భావకవితామహతి శ్రీ వారణాసి వెంకట్రావుగారి గీతాలలో ప్రతిఫలిస్తుందనడంలో అత్యుక్తి లేదు.

మంగళం గురుదేవాయ; మంగళం జ్ఞానదాయినే
మంగళం పర్తివాసాయ, మంగళం సత్యసాయినే
జై సాయినాథ మహారాజు కీ జై

# Effect of Bio-Stimulants on Growth and Yield of cow pea (*Vignaunguiculata* (L.) walp)

By

**G.V. SAIRAM YADAV**

***DEPARTMENT OF BOTANY***

***SRR & CVR Govt. Degree College (Autonomous),***

***Vijayawada-520004, A.P., India***

**2021**

# Effect of Bio-Stimulants on Growth and Yield of cow pea (*Vigna unguiculata* (L.) walp)

A. Kanthasri[1], D. Jyothi[2] and G.V. Sairam Yadav[3]

*Department of Botany, SRR & CVR Govt. Degree College (Autonomous), Vijayawada-520004, A.P., India*

## ABSTRACT

A field experiment is carried out at agriculture field of SRR & CVR Government Degree College, Vijayawada during April 2021 to study the influence of different levels of Jeevamrutha, sea weed and KNF (Korean Natural Farming). The results reveals that application of jeevamrutha at 1000 lha,$^{-1}$ 3% of sea weed *Sargassum swartzii* (SSE) and KNF at 5-3-2 nutra rich pellets, significantly influenced growth parameters like plant height, number of branches, number of leaves, number of pods per plant, length of pods, number of seeds per pod, seeds weight per plant and 100 seed weight. Application of KNF is more affective in producing higher grain yield in cow pea.

**KEY WORDS**: Jeevamrutha, sea weed, KNF, cow pea, height, grain yield.

Corresponding Author e-mail ID: Kanthixavier@gmail.com

## INTRODUCTION

Cow pea (*Vigna unguiculata* L. Walp), is an important vegetative legume crop, belongs to family Fabaceae, consumed by people all around the world. Especially in the developing nations, and is rich in proteins, vitamins and essential minerals. Cow pea seeds have been reported to contain about 0.18-0.59% tannins (Reddy *et al.* 1985). The crop utilized either for dry seeds (or) green pods (Abbas and Akladious, 2013). It is considered as rich source of carbohydrates and dietary fibers (Goncalves *et al.* 2016). It is popularly called as vegetable meat as it playsan important role in Indian diet on account of high per cent of proteins (23.14%), which is double than that of cereals. The many benefits associated with organic farming practices have renewed interest in adoption of the same among farming community and this has started gaining momentum of all crops.

The aim of this study was to compare Jeevamrutha, seed weed and KNF on growth and yield capacity of *Vigna unguiculata* L. Walp for the development and use of environmental friendly biofertilizer in sustainable organic farming.

## MATERIALS AND METHODS

A field experiment was conducted during Kharif April, 2021. The experiment was laid out in factorial randomized complete block design (FRCBD) with jeevamrutha, sea weed and KNF (Korean Natural Farming) as 3 factors and is tried at three and four levels respectively. Thus, the 3 treatment combinations were replicated thrice and tried in FRCBD. Jeevamrutha was applied to soil, sea weed extract applied as manure to the soil and KNF is applied to soil for the development of IMO (indigenous microorganisms).

## Preparation and application

**Jeevamrutha:**Jeevamrutha was prepared by mixing 10 kg of cow dung, 10litre of cow urine, 2 kg of local jaggery, 2 kg of pigeon pea flour and handful of soil collected from farm. All these were put in 200litre capacity plastic drum and mixed thoroughly and volume was made upto 200litre. The solution was regularly stirred clockwise in morning, afternoon and in evening continuously for 10 days and it wasused for soil application, it increases the nitrogen percentage in organic fertilizer (Herran, J., Toress, RRS, Rojo, G.E. 2008).

**Sea weed:**:*Sargassum swatzii* extract (SSE) was prepared using *Sargassum swartzii* collected from Tamil Nadu, India. The sea weeds were washed, dried and pulverized into fine powder, with continuous stirring for 15 min, filtered and stored at 4°C. the filtrate was assumed as 100% SSE extract and different concentration of SSE (3%, 4% and 5% v/v) were prepared by diluting with distilled water. The total organic composition of SSE were analyzed according to the procedure described in (Mondal *et al*. 2015).

**KNF (Korean Natural Farming);**Involves the collecting and culturing indigenous microorganisms (IMO). This farming approach has been extensively promoted by Han-Kyucho and his followers (Cho and Cho, 2010; Drake, 2012).

## RESULTS AND DISCUSSION

The experiments proved that the natural inputs are important, as they enhance plant growth and IMO proliferation (Table 3) and also the experimental results are showing approximate analysis as (Maghirang, 2011). Enhanced growth parameters due to interaction of sea weed, Jeevamrutha and IMO are due to significant effect of rhizobia bacteria with soil application of IMO has helped translocation of carbohydrates to developing rootnodules as reported by (Sait and Kibritci, 2016). In the present study, all the yield attributing parameters were significantly higher with

IMO, which might be due to favourable effects of IAA, GA3, which mean the microbial population (Cho, 2010) (Table 4). The Korean Natural Farming is a great alternative for the farms looking to become self-sufficient. The comparable, height, leaf area, pod size, number of seeds per pod are comparatively greater with the application of IMO (table 4). The application of sea weed, jeevamrutha and KNF has given increased rate to IMO (Fig. 1F[4]).

Our findings coincide with those of earlier studies carried out on *Vigna unguiculata* L. (Sivasankari *et al.*, 2006), where there there was an increase in vegetative growth by the application of IMO (Fig. 1.D). The length of the pod size is comparatively larger (Fig. 1F[4]) when treated with KNF as shown in figure. And also the height of the plant is approximately larger when treated with KNF (Fig. 1.D).

**Statistical analysis**: Data was analysed using analysis of variance (ANOVA) following randomized block design (Gomez and Gomez, 1989). Differences were considered significant at 5% level of probability.

## CONCLUSION

KNF is the rich source of the beneficial microorganisms such as nitrogen fixing and phosphate solubilizing bacteria, from this study, it is found that KNF is effectively used and it helps to improve efficient microbial consortia thereby increasing NPK content and plant growth promoting factors. KNF is the best alternative to chemical fertilizer to improve soil fertility, crop productivity and quality.

## ACKNOWLEDGEMENT

Authors are thankful to Principal, for kind operation for carrying out the project.

**Morphological characters of cow pea (*Vigna unguiculata* (L.) Walp)**

**Table 1**

| **15 days** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Parameters** | **Shoot length (cm)** | **Root length (cm)** | **Leaf area (cm²)** | **No of pods per plant** | **No of seeds per pod** | **Seed weight of 100** |
| Un-treated | 10 | 7 | 12 | 0 | 0 | 0 |
| Seaweed | 12 | 9 | 8 | 0 | 0 | 0 |
| Jeevamrutha | 14 | 10 | 20 | 0 | 0 | 0 |
| *KNF* | *17* | *12* | *24* | *0* | *0* | 0 |

**Table 2**

| **30 days** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Parameters** | **Shoot length (cm)** | **Root length (cm)** | **Leaf area (cm²)** | **No of pods per plant** | **No of seeds per pod** | **Seed weight of 100** |
| Un-treated | 12 | 10 | 15 | 0 | 0 | 0 |
| Seaweed | 15 | 12 | 21 | 3 | 2 | 8 |
| Jeevamrutha | 16 | 13 | 22 | 4 | 3 | 10 |
| KNF | 21 | 15 | 28 | 6 | 3 | 13 |


**Table 3**

| **45 days** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Parameters** | **Shoot length (cm)** | **Root length (cm)** | **Leaf area (cm²)** | **No of pods per plant** | **No of seeds per pod** | **Seed weight of 100** |
| Un-treated | 14 | 11 | 17 | 1 | 0 | 1 |
| Seaweed | 16 | 13 | 23 | 5 | 3 | 10 |
| Jeevamrutha | 19 | 15 | 26 | 6 | 5 | 13 |
| KNF | 27 | 17 | 31 | 8 | 8 | 17 |


**Table 4**

| **60 days** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Parameters** | **Shoot length (cm)** | **Root length (cm)** | **Leaf area (cm²)** | **No of pods per plant** | **No of seeds per pod** | **Seed weight of 100 (Gms/mg)** |
| Un-treated | 16 | 19 | 3 | 3 | 2 | 10 |
| Seaweed | 18 | 15 | 2 | 70 | 7 | 15 |
| Jeevamrutha | 21 | 17 | 27 | 10 | 8 | 16 |
| KNF | 29 | 20 | 40 | 12 | 10 | 23 |


Graph 1





Graph 2




Graph 3




Graph 4



measuring the height of plant and length of pod





fig 1

## REFERENCES


Gomez K A Gomez A A 1984. Statistical Procedures for Agricultural Research, John Wiley and Sons, New York.

Sivasankar S, Venkatesalu V, Anantharaj M and Chandrasekharan M 2006. Effect of sea weed extracts on the growth and biochemical constituents of *Vigna sinensis*. Bioresource Technology **97:** 1745-1751.

Sait M and Mehmet Kibritci 2016. Effect of nitrogen and phosphorus levels on nodulation and yield components in faba bean (*Vicia faba* L.) Leguma Research. **39(6)**: 991-994.

Draka 2012. Fermented plant juice. http://naturalfarminghawaii.net/2012/04/fermented-plant-juice-recipe/

Cho H K and J Y Cho 2010. Natural Farming Han-Kyu Cho, CGNF, Seoul, South Korea.

Maghirang Rodel G 2011,. Organic Fertilizers from Farm Waste Adopted by Farmers in the Philippines, Institute of Plant Breeding Crop Science Cluster, Retired January 10, 2017, http://www.fftc.agnet.org/library.php>func=view&id=20110804161833

Abbas S and S Akladious 2013. Application of carrot root extract induced salinity tolerance in cow pea (*Vigna sinensis* L.) Seedings. *Pakistan Journal of Botany* **45**: 7955-806.

Goncalves A, P.Goufo A, Baroos R, Dominguez-Perles H. E Rosa, L Ferreira and M Rodrigues 2016,. Cowpea (*Vigna unguiculata* L. Walp), a renewed multipurpose crop for a more sustainable agri-food system: nutritional advantages and constraints. *Journal of the Science of Food and Agriculture*. **96**: 2941-2951.

Mondal D, Ghosh A, Prasad K, Singh S, Bhatt, N Zodape S T, Chowdhary J P., Chaudhari J, Chatterjee P B, Seth A. Ghosh P K 2015. Elimination of gibberellins from *Kappaphycus alvarezil* seaweed sap foliar spray enhances corn stover production without compromising the grain yield advantage, *Plant Growth Regul*. **75**: 657-666.

Reddy N R, Pierson, M D.\, Sathe S K, Salunkhe D K. 1985. Dry bean tannins: a review of nutritional implications. *J. Am. Oil Chem. Soc.* **62**: 541-549. https://doi.org/10.1007/BPO2542329

Herran J, Toress RRS, Rojo Ge 2008. Importance is de losabonasorganicos Ra Xinhai **4:** 57-67.

# SRR&CVR GDC(A),VIJAYAWADA

## POSTER PRESENTATION

REPORT: From Department of Physics & Electronics.

Name of the Student : B.Ravi Kiran , CLASS :III MPC(EM)

R.NO : 19301224

poster presentation at : SDM Siddardha Mahila Kalasala, Vijayawada

Topic : Latest technologies in energy efficiency

Guidance of class lecturer : BY T.V.V.Priya,Lecturer in physics

Date of presentation : 11-12-2021

Acheivement : Certificate of Excellence .

